గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

తక్కశిలలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయుడు

ఉండవెల్లి, అక్టోబర్ 2 : మండలంలోని తక్కశిలలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ అహింసా మార్గంలో ప్రజలను నడిపించి బ్రిటీష్ పాలకులు దేశం విడిచి వెళ్లేలా పోరాడారని వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

భారతజాతికి స్వేచ్ఛనందించిన మహనీయుడు

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్ 2: భారత జాతికి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని కలెక్టర్ సంతోష్ అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం పాతబస్ స్టాండ్ వద్ద విగ్రహానికి, రాజీవ్‌మార్గ్‌లోని లాల్‌బహదూర్‌శాస్త్రి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహమే ఆయుధంగా అహింసామార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని పేర్కొన్నారు. గాంధీ ఆలోచనలు స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే కలెక్టరేట్, జెడ్పీ కార్యాలయంలో గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్డీవో రాంచందర్, జెడ్పీ సీఈవో కాంతమ్మ, ఏవో భద్రప్ప, తాసీల్దార్ మల్లికార్జున పాల్గొన్నారు.

సమాజ సేవకులకు సన్మానం

జోగులాంబ గద్వాల జిల్లాలో వివిధ రంగాల్లో సమాజానికి ఉత్తమ సేవలు అందించినందుకు గాంధీ జయంతి సందర్భంగా నలుగురు కార్మికులను కలెక్టర్ సంతోష్ కలెక్టరేట్‌లో శాలువాతో సన్మానించారు. సైదమ(మున్సిపల్ స్వీపర్), హరిప్రసాద్ (కామటి గద్వాల మున్సిపాలిటీ), శ్రీదేవి (ఆశాకార్కర్), శ్రీలక్ష్మీదేవి బాలల హక్కుల రక్షణ, చైల్డ్ లేబర్, బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయగా..వారిని సత్కరించారు.

గాంధీమార్గాన్ని ఆచరించాలి

- కలెక్టర్ ఆదర్శ్‌సురభి

ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఆదర్శ్‌సురభి

వనపర్తి టౌన్, అక్టోబర్ 2: ఆయుధాలతో సాధించలేనిది అహింసతో సాధించిన గాంధీమార్గం అన్నివేళలా ఆచరణీయమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం కలెక్టర్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి గాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ వీరయ్య, మహాత్మాగాంధీపై రచించిన ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా అధికారులు ఉమాదేవి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు. అలాగే ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ గిరిధర్ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వీరారెడ్డి, డీఎస్పీ కృష్ణకిశోర్, అప్పల్‌నాయుడు, శివకుమార్, నరేశ్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సత్యశోధన పాదయాత్రతో యువత సన్మార్గం

ఆర్యవైశ్య సత్రంలో గాంధీ విగ్రహాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

అలంపూర్, అక్టోబర్ 2 : నేటి సమాజంలో యువత మత్తు పదార్థాలకు ఆకర్షితులై తప్పుదోవలో నడుస్తున్నారని, వారిని సన్మార్గంలో పెట్టే ప్రయత్నంలో భాగమే సత్య శోధన పాద యాత్ర నిర్వహిస్తున్నట్లు విశ్రాంత జిల్లా విద్యాధికారి డాక్టర్ శివార్చక విజయ్‌కుమార్ అన్నారు. 100 రోజులు, 1000 కిలోమీటర్లు పాదయాత్రను అలంపూరు క్షేత్రంలో బుధవారం జోగులాంబ ఆలయంలో పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ యువత మత్తు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ పౌష్టికాహారం తీసుకోవాలని, ఆధ్యాత్మిక విలువలతో కూడిన విద్య కోసం కృషి చేయాలన్నారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడి జీవ వైవిధ్యాన్ని పెంపొందించుకోవాలని, భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు అలంపూర్‌లో ఆర్యవైశ్య వాసవీ నిత్యాన్నదాన సత్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆర్యవైశ్య నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్యుల సంఘం ప్రతినిధులు వెంకట్రామయ్యశెట్టి, రమేష్‌గుప్తా, కృష్ణుడు, వందే మాతరం ఫౌండేషన్ అధ్యక్షుడు మాధవ రెడ్డి, గాంధీ గ్లోబల్ చైర్మన్ గున్న రాజేందర్‌రెడ్డి, నాగేంద్ర, గీతా ఫౌండేషన్ చైర్మన్ బడేసాబ్, పట్టణ ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నదానం.. మహాదానం

ఖిల్లాఘణపురం,అక్టోబర్ 2: మండల కేంద్రం సమీపంలోని వీరన్న గుట్టపై వెలిసిన ఘనలింగేశ్వర, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి అభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం సామాజిక కార్యకర్త కమ్మరి గోపీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, VALLAPUREDDY LAXMAMMA, R/o. 20-52/6, Teachers Colony, Achampet, Nagarkurnool, TS-509 375. I Changed My Name as VALLAPUREDDY LAXMI, W/o. Vallapureddy Venkat Reddy.
NT-338857

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

మహాత్ముడి జీవితం ఆదర్శం

- జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్
- ఘనంగా మహాత్మా గాంధీ జయంతి
- నివాళులర్పించిన అధికారులు, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు

కొత్తకోట, అక్టోబర్ 2: మహాత్ముడి జీవితం నేటి యువతరానికి ఆదర్శం కావాలని హైకోర్టు న్యాయవాది సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని సంకిరెడ్డిపల్లిలో మాజీ ఎంపీటీసీ సుదర్శన్ రెడ్డితల్లి దండ్రులు పెద్ద బుచ్చయ్య, ఆండాళమ్మ జ్ఞాపకార్థం గ్రామంలో మహాత్ముడి విగ్రహం, ప్రాథమిక పాఠశాల ఆవరణలో సరస్వతీ విగ్రహాలను ఏర్పాటు చేశారు. విగ్రహాల ప్రారంభోత్సవానికి హైకోర్టు న్యాయవాది హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. అనంతరం విగ్రహదాతను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివరాజు, చంద్రకళ, గ్రామ పెద్దలు రాఘవరెడ్డి, సురేందర్‌రెడ్డి, అగ్ని పోరెడ్డి, సురేందర్ రెడ్డి, విష్ణుమూర్తి, ఆంజనేయులు, సంపత్‌రెడ్డి ఉన్నారు.

వనపర్తి జిల్లాకేంద్రంలో..

వనపర్తి టౌన్, అక్టోబర్ 2: జిల్లా కేంద్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి గాంధీ చౌక్‌లో విగ్రహం వరకు వాహన ర్యాలీ నిర్వహించి విగ్రహానికి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేశ్, వైస్ చైర్మన్ కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర ప్రణళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో లాల్‌బహదూర్ శాస్త్రి, గాంధీ జయంతి నిర్వహించారు. అనంతరం గాంధీ చౌక్‌లో విగ్రహానికి పూలమాల వేసి రక్త దాన శిబిరం నిర్వహించారు. బీఆర్ఎస్, ఉద్యోగ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, కౌన్సిలర్లు, ఉద్యోగ సంఘం నాయకులు పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామారాజు, దామోదర్ రెడ్డి,స్వామి, లక్ష్మి, శ్రీనివాస్, పుష్ప పాల్గొన్నారు.

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, అక్టోబర్ 2: గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లో బుధవారం గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కాళీనాథ్, శివన్న, వెంకటేశ్, చంద్రశేఖర్, వెంకటయ్య, బాలస్వామి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీదొడ్డి మండలంలో..

కేటీదొడ్డి, అక్టోబర్ 2: తాసీల్దార్ కార్యాలయంలో డీటీ శివశంకర్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమా గ్రామాల జీపీల వద్ద కార్యదర్శులు గాంధీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రవి బాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ములకు ఘననివాళి

గద్వాలటౌన్, అక్టోబర్2: జిల్లాకేంద్రంలోని మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి విగ్రహాలకు రాజకీయ పార్టీలు, ఉపాధ్యాయ, కులసంఘాల నాయకులు బుధవారం నివాళులర్పించారు. అలాగే పీజీ సెంటర్‌లో ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి గాంధీ చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు గోపీనాథ్, గణేశ్, రఫీ, ఆంజనేయులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి, శివారెడ్డి, దేవదాసు,రవి కృష్ణవేణి, జయశ్రీ పాల్గొన్నారు

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, అక్టోబర్ 2: స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని గాంధీ విగ్రహానికి చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, శ్రీరంగాపురంలో మాజీ జెడ్పీటీసీ రాజేంద్రప్రసాద్ పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే స్థానిక సుభాశ్ చౌరస్తా వద్ద లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమోదిని, వైస్‌చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

అయిజ, అక్టోబర్ 2 : స్వాతంత్ర్య పోరాటంలో తనదైన పాత్ర పోషించి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, గాంధీ చౌక్‌లోని గాంధీజీ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ దేవన్న, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటయ్య, బీఆర్ఎస్వీ జిల్లా నేత కురువ పల్లయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అఖిలపక్ష కమిటీ నాయకులు, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, అక్టోబర్ 2: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి ఎంపీడీవో ఆంజనేయరెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ అసిస్టెంట్ నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాశ్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో జీపీ కార్యాలయంతోపాటు సంత బజార్‌లో గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని బిజ్వారం, అమరవాయి, తాటికుంట, ఎల్కూర్, పాల్వాయి, మద్దెలబండ తదితర గ్రామాల్లో గాంధీ జయంతి నిర్వహించారు.


సంకిరెడ్డిపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

మహాత్ముడి ఆశయాలను సాధిద్దాం

అలంపూర్, అక్టోబర్ 2 : గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, మహాత్మాగాంధీ కలలకన్న ఆశయాలను సాధించేందుకు ప్రతిజ్ఞ చేయాలని అలంపూర్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటీలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ రూరల్, అక్టోబర్ 2 : మహాత్మాగాంధీ జయంతిని బుధవారం మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా జరుపుకొన్నారు. మండలంలోని వెంకటాపురం, యాపదిన్నె, చిన్నతాండ్రపాడు, సంకాపురం, బింగిదొడ్డి, ఎక్లాస్‌పురం, ఈడిగానిపల్లి తదితర గ్రామాల్లో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు మండలంలో..

గట్టు, అక్టోబర్ 2: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో చెన్నయ్య, పీఏసీసీఎస్ కార్యాలయంలో చైర్మన్ వెంకటేశ్, తాసీల్దార్ కార్యాలయంలో ఏఆర్ఐ కృష్ణ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ధరూర్ మండలంలో..

ధరూరు, అక్టోబర్ 2: మండలంలోని ఓబులోనిపల్లిలో పంచాయతీ కార్యదర్శి వసంత ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సురేశ్, మహేశ్, నర్సింహులు, కుంటెన్న, బువ్వన్న, ఆశవర్కర్, తిమ్మప్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, అక్టోబర్ 2: మండలంలోని ఆయా గ్రామాల్లో గాంధీ విగ్రహాలు, చిత్రాపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తాసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో ప్రసన్నకుమారి, వివిధ శాఖల అధికారులు, అఖిల పక్షం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మకూర్ మండలంలో..

ఆత్మకూరు, అక్టోబర్ 2: మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గాయిత్రీయాదవ్, ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీచౌక్‌లోని విగ్రహానికి వివిధ కులసంఘాలు, రాజకీయ ప్రముఖులు, అధికారులు, అనధికారులు, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, అక్టోబర్ 2: మండల కేంద్రం తోపాటు కేతేపల్లి, తెల్లరాళ్లపల్లి, తెల్లళర్లపల్లి తండా తదితర గ్రామాల్లో అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహావిష్కరణ

రాజోళి, అక్టోబర్ 2 : మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం గాంధీ జయంతిని నిర్వహించారు. మాన్‌దొడ్డిలో గ్రామ పెద్దల సహకారంతో ఏర్పాటు చేసిన గాంధీజీ విగ్రహాన్ని గ్రామ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాలో..

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 2 : ఎర్రవల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో బుధవారం గాంధీ జయంతిని నిర్వహించారు. అదేవిధంగా పదో పటాలంలో అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పదో బెటాలియన్ ఆర్ఐలు రాజారావు, రాజు, ఆర్పీ సింగ్, గోపాల్, వెంకటేశ్వర్లు, సుధీర్‌తోపాటు ఆయా గ్రామాల అధికారులు పాల్గొన్నారు.

గాంధీజీ జయంతి వేడుకల్లో చిన్నారులు

గద్వాల పీజీ సెంటర్‌లో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

ఆత్మకూరులో నివాళులర్పిస్తున్న చైర్మన్ గాయిత్రీ యాదవ్

అయిజలో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

అలంపూర్‌లో నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్

గట్టు పీఏసీఎస్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న చైర్మన్

పెబ్బేరులో లాల్ బహదూర్ శాస్త్రికి నివాళులర్పిస్తున్న నాయకులు

మాన్‌దొడ్డిలో విగ్రహావిష్కరణ చేస్తున్న గ్రామ రైతు సంఘం నాయకులు

పదో పటాలంలో నివాళులర్పిస్తున్న అదనపు కమాండెంట్ సుబ్రహ్మణ్యం

రోడ్డుప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పెబ్బేరు, అక్టోబర్ 2: బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని వేగంగా వచ్చిన కారు ఢీకొని దుర్మరణం చెందిన ఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. పీపనగండ్ల మండలం కల్వరాలకు చెందిన శివశంకర్ యాదవ్ (38) పెబ్బేరు మండలం రంగాపురం వద్ద జాతీయ రహదారిపై వెళ్తుండగా.. కర్నూలు నుంచి హైదరాబాద్ వెళ్తున్న స్కార్పియో బైకును ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జి ఎస్సై రామేశ్వరరెడ్డి తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని..

కొత్తకోట, అక్టోబర్ 2: గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన మంగళవారం అర్ధరాత్రి కొత్తకోట మండలం కడుకుంట్ల స్టేజీ సమీపంలో ఎన్‌హెచ్44పై చోటు చేసుకున్నది. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. మంగళవారం అర్ధరాత్రి కడుకుంట్ల స్టేజీ వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వనపర్తి మార్చూరీకీ తరలించినట్లు ఎస్సై తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

అమరచింత, అక్టోబర్ 2: అనారోగ్యంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణంలో చోటుచేసుకున్నది. పట్టణంలోని 10వ వార్డులో నివాసముంటున్న వాకిటి రాజు(42) పట్టణ శివారులోని వ్యవసాయబావిలో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతకాలంగా అనారోగ్యం కారణంగా మంగళవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లిన రాజు రాత్రి వరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెదికారు. బుధవారం గొర్రెలకాపరుల సమాచారంతో వ్యవసాయ బావిలో రాజు మృతదేహాన్ని గుర్తించారు. ఈమేరకు పోలీసులు మృతదేహాన్ని ఆత్మకూరు దవాఖానకు తరలించారు. మృతుడికి ఇద్దరు కుమారులు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

'అసత్య ఆరోపణలు చేసిన మీడియాపై చర్యలు తీసుకోవాలి'

వనపర్తి టౌన్, అక్టోబర్ 2: మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తున్న మీడియా (బీ టీవీ)పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు బుధవారం వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. జిల్లా కేంద్రంలోని నాగవరం శివారు 167 సర్వే నెంబర్‌లో మాజీ మంత్రి రెండెకరాల భూమిని ఐటీ నిర్మాణానికి అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా రూ.2కోట్లు వెచ్చించి నిర్మాణం చేసేందుకు శంకుస్థాపన చేశారని, అసలు విషయాలు తెలుసుకోకుండా కబ్జాల పేరుతో తప్పుడు కథనాలు ప్రచురించడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. వార్తలు రాసే ముందు వాస్తవాలు తెలుసుకొని, వివరాలు అడిగి రాయాలన్నారు. తప్పుడు వార్తలు రాసినందుకు బీ టీవీ యజమాన్యం, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షుడు రమేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.

దుండగులపై చర్యలు తీసుకోవాలి

వనపర్తి మండలం చందాపూర్ రైతువేదిక వద్ద నాగలి పట్టిన రైతు విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండల బీఆర్ఎస్ కోరారు. ఈ విషయమై బుధవారం రూరల్ ఎస్సైకి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో మాణిక్యం, రఘువర్ధన్‌రెడ్డి, నర్సింహా, మహేశ్వర్ రెడ్డి, జోహెబ్, రాము, కురుమూర్తి, శ్యాం, నాగరాజు తదితరులు ఉన్నారు.

రూరల్ పీఎస్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

క్రీడలతో మానసికోల్లాసం

- డీవైఎస్‌వో ఆనంద్

గద్వాల రూరల్, అక్టోబర్ 2: క్రీడలు శారీరక వికాసంతోపాటు మానసిక వికాసానికి దోహదపడుతాయని డీవైఎస్‌వో ఆనంద్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో బుధవారం జిల్లాస్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు. క్రీడల్లో అండర్-14,16,18,20 విభాగాల్లో 60,100,400, 800,1కి.మీ రన్నింగ్‌తోపాటు లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 350మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభకనపరిచిన వారు ఈనెల 7, 8న హన్మకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ కార్యదర్శి జితేందర్, జిల్లా అధ్యక్షుడు బీసన్న, కార్యదర్శి సతీశ్‌కుమార్, నాగేశ్ బాబు, ఆనంద్, కృష్ణయ్య, ఆంజనేయులు, అశోక్, భీమేశ్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న డీవైఎస్‌వో ఆనంద్

ఖిల్లా యువకుడికి అరుదైన గౌరవం

గవర్నర్ నుంచి డాక్టరేట్ అందుకుంటున్న శివకుమార్

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 2: మండలంలోని కమాలోద్దీన్‌పూర్‌కు చెందిన శివ కుమార్ ముదిరాజు అరుదైన గౌరవం దక్కింది. మంగళవారం హైదరాబాలోని గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారి గ్లోబల్ ఫిష్ ఆడిటోరియంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ నుంచి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ)పట్టాను అందుకున్నారు. దక్షణాంధ్ర యుగంలోని సాంత్వన కావ్యాలు బాఫా, సాహిత్యాలు, అనుశీలన అంశంపై పరిశోధనలు పూర్తి చేసిన సందర్భంగా డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో చీఫ్ డైరెక్టర్ ఆఫ్ ది యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్ చాన్స్‌లర్ బసుత్కర్ జగ ఈశ్వర్‌రావు పాల్గొన్నారు.

పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

గద్వాలటౌన్, అక్టోబర్ 2: జిల్లాలో ఈనెల 3నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న ఓపెన్ పదో తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు అన్ని